ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓహో.. హోహో.. లలితా.. నా ప్రేమకవితా.. నా ప్రేమకవితా

చిత్రం: మల్లెపూవు (1978)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఓహో.. హోహో.. లలితా.. నా ప్రేమకవితా.. నా ప్రేమకవితా

గగనవీణ సరిగమలు పాడగా

ఆ ఆ ఆ ఆఆఆ

నీ జఘనసీమ స్వరజతులనాడగా

ఆ ఆ ఆ ఆఆ ఆఆ ఆ

తళత్తళలతో తరుణ కిరణ సంచలిత లలిత శృంగార తటిల్లత కదలగా

కనులు చెదరగా..

కదలిరా.. కవితలా.. వలపుకే వరదలా

ఓహో.. హోహో.. లలితా.. నా ప్రేమకవితా

చరణం 1:

మల్లెపూవులు మధువు పొంగులా వెల్లువైన కవితా

నీ కన్నెవయసు నా ఇంద్రధనుస్సుగా కదలిరావే నా లలితా

గున్నమావిలా కన్నెమోవి సన్నాయి పాట వినిపించగా

హరి మనస్సులో తొలి ఉషస్సు నా నుదుట తిలకమే ఉంచగా

నీ అందాలే మకరందాలై మల్లె సుగంధం నాలో విరిసే

సిగమల్లె పిలుపులే అందుకో

సిరిమల్లె తీగవై అల్లికో

ఈ మల్లెపూవే నీ సొంతము

కదలిరా.. కవితలా.. వలపుకే వరదలా

ఓహో.. హోహో.. లలితా.. నా ప్రేమకవితా

<u>చరణం 2:</u>

వయసు తోటలో మనసు పాటలా వెల్లివిరిసెలే నీ కథా

నా అణువు అణువు నీ వలపు వేణువై ఝల్లుమన్నదీ నా ఎదా

తెలుగు పాటలే జిలుగు పైటలై పరువాలే పలికించగా

పూల ఋతువు నీ లేత పెదవిలో పున్నమలై పులకించగా

ChimataMusic.com
Patha Patala Parnasala

నీ ఊహలలో నే ఊర్వశినై.. నీ కౌగిలికే నే జాబిలినై

నీ కాలిమువ్వ నా కవితగా.. నా దారిదివ్వె నీ మమతగా

ఈ మల్లెపూవే నా లలితగా

కదలిరా.. కవితలా.. వలపుకే వరదలా

ఓహో.. హోహో.. లలితా.. నా ప్రేమకవితా.. నా ప్రేమకవితా.. నా ప్రేమకవితా